

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

## అన్నదాతపై కేసులు అప్రజాస్వామ్యం

- బీఆర్ఎస్ మండల, పట్టణాధ్యక్షులు సురేందర్‌రావు, నర్సింహారెడ్డి

ముస్తాబాద్, జూన్ 6 : మా పొలాలు లాక్కొని పొట్టలు కొట్టొద్దని అన్నదాతలు ఆందోళనకు చేస్తే అక్రమ కేసులు పెట్టడం అప్రజాస్వామికమని ముస్తాబాద్ బీఆర్ఎస్ మండల నాయకులు తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి మాట్లాడుతూ, ఇథనాల్ ఫ్యాక్టరీ ఈ ప్రాంతంలో పెట్టొద్దని పోరాటం చేస్తున్న పెద్ద జన్వాడ గ్రామస్తులపై గురువారం కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో లాఠీచార్జి చేయించి అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ గద్దెనెక్కడానికి అడ్డగోలు హామీలిచ్చి, నెరవేర్చే సత్తాలేక ప్రజాక్షేత్రంలో ఓడిపోతూ, మరోపక్క ప్రజలను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు చేస్తున్నదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరును యావత్ తెలంగాణ సమాజం చూస్తుందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, సీనియర్ నాయకుడు చెవుల మల్లేశ్ యాదవ్, యూత్ మండలాధ్యక్షుడు శీలం స్వామి, సీనియర్ నాయకులు చెవుల మల్లేశ్, ముక్క మల్లయ్య పాల్గొన్నారు.

## రైతులపై ప్రభుత్వ తీరు హేయం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్

సిరిసిల్ల టౌన్, జూన్ 6: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై లాఠీచార్జి చేసి వారిపైనే అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ రాష్ట్రనేత కంచర్ల రవిగౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడా రు. జోగులాంబ గద్వాల జిల్లాలో రాజోలి మండలం పెద్దదన్వాడ గ్రామంలో గ్రామస్తులు, రైతులు ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును పెద్దదన్వాడ చుట్టుపక్కల గల 12గ్రామాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. అయినప్పటికీ పరిశ్రమ నిర్వాహకులు పనులు చేపడుతుండడంతో నిరసన తెలిపేందుకు వచ్చిన వారిపై పోలీసులు లాఠీచార్జి చేయడంతోపాటు పలువురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణంతో స్థానికులకు ఆరోగ్య సమస్యలు వస్తాయని, వ్యవసాయ రంగంపై సైతం దుష్ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం వెంటనే ఓ నిర్ణయానికి రావాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతుల పక్షాన బీఆర్ఎస్ మహాధర్నా చేపడుతుందని హెచ్చరించారు. ఇక్కడ వడ్లూరి సాయికుమార్, ఎస్కె అఫ్రోజ్, కాసర్ల వినయ్, అజ్జు, గాజుల రాకేశ్, సంతోష్, భానుకిరణ్, శ్రీనివాసరావు, సలీం, తదితరులున్నారు.

## మొక్కలు నాటి.. కేక్ కట్ చేసి..

- ఘనంగా జోగినపల్లి రవీందర్ రావు జన్మదిన వేడుకలు



మొక్కలు నాటుతున్న బీఆర్ఎస్ నాయకులు

బోయినపల్లి రూరల్, జూన్ 6 : గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన వ్యవస్థాపకుడు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన హరిత హారంలో భాగంగా శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జోగినపల్లి రవీందర్ రావు పాల్గొని మొక్కలు నాటారు. మండలంలోని తడగొండ గ్రామంలో తన జన్మదినం సందర్భంగా నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కేక్ కట్ చేసిన అనంతరం ఆలయ పరిసరాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, మాజీ వైస్ ఎంపీపీ నాగయ్య, మాజీ జడ్పీటీసీ కొంకటి లచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు, మాజీ సర్పంచ్ చిందం రమేశ్, మాజీ మండల అధ్యక్షుడు మల్లేశం, నాయకులు శంకర్, భాస్కర్, రాజు, శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి, రమేశ్, సాగర్, కోటితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## టెక్స్‌టైల్ పార్క్ కార్మికులకు యారన్ సబ్సిడీ వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రమణ



జేడీకి వినతి పత్రం అందజేస్తున్న సీఐటీయూ పవర్‌లూం కార్మిక సంఘ జిల్లా అధ్యక్షుడు రమణ,నేతలు

సిరిసిల్ల రూరల్, జూన్ 6: సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్క్ కార్మికులకు చెల్లించాల్సిన యారన్ సబ్సిడీని వెంటనే చెల్లించాలని సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ డిమాండ్ చేశారు. శుక్రవారం తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి శివారులోని టెక్స్‌టైల్ పార్క్‌లో సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ ఆధ్వర్యంలో కార్మికులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులకు రావాల్సిన యారన్ సబ్సిడీ, ఉపాధి, ఇతర సమస్యలపై చర్చించారు. అనంతరం టెక్స్‌టైల్‌పార్క్‌లోని పరిపాలన భవనానికి విచ్చేసిన చేనేత జౌళిశాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్‌వీ రావును కలిసి, సమస్యలు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, టెక్స్‌టైల్ పార్క్‌లో కార్మికులకు నిరంతరం ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మెరుగైన వేతనం అందేలా ఉపాధి కల్పించాలని కోరారు. కార్మికులకు చెల్లించాల్సిన యారన్ సబ్సిడీ వెంటనే అందివ్వాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో టెక్స్‌టైల్ పార్క్ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కూచన శంకర్, మామిడాల శ్రీనివాస్, రాచర్ల వేణు, పులి రమేశ్, కందికట్ల శ్రీనివాస్, వెంకటేశ్, కార్మికులు పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడితే కేసులు తప్పవు

- ఎస్పీ మహేశ్ బీ గితే



జిల్లా కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లిం పెద్దలతో ఏర్పాట్లపై మాట్లాడుతున్న ఎస్పీ

రాజన్న సిరిసిల్ల, జూన్ 6 (నమస్తే తెలంగాణ) : డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడితే కేసులు తప్పవని ఎస్పీ మహేశ్ బీ గితే హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో కేసుల వివరాలను ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. పది రోజుల్లో చేపట్టిన డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో కోర్టు 31 మందికి జైలు శిక్ష, 46 మందికి జరిమానాలు విధించినట్లు తెలిపారు. అందులో ఇద్దరికి 10రోజుల జైలు, రూ. రెండువేల జరిమానా, ఒకరికి మూడు రోజుల జైలు, రూ.రెండువేలు జరిమానా, 15 మందికి రెండు రోజులు జైలు రూ.రెండువేల జరిమానా, 11మందికి నాలుగు రోజుల జైలు, రూ.రెండువేల జరిమానా, మరికొంత మందికి ఏడురోజులు జైలు శిక్ష రూ. రెండువేల జరిమాన విధించినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకున్నపుడే నివారించే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతిరోజూ డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనం నడిపి పట్టుబడ్డ వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### బక్రీద్ భద్రతా ఏర్పాట్ల పరిశీలన

సిరిసిల్ల టౌన్, జూన్ 6: నేడు జరుగనున్న బక్రీద్ పండును పురస్కరించుకుని భద్రతా ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని సాయినగర్‌లో గల ఈద్గాను సందర్శించారు. ముస్లిం పెద్దలతో చర్చించి భద్రతపై సిబ్బందికి సూచనలు చేశారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డ వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా సరిహద్దులో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 24గంటలు వాహనాల తనిఖీలు నిర్వహించి, పశువుల అక్రమ రవాణా జరుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు పోస్టు చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెడుతామని హెచ్చరించారు. ఆయన వెంట పట్టణ సీఐ కృష్ణ, సిబ్బంది ఉన్నారు.

## బాల కార్మికులను బడిబాట పట్టించాలి

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

రాజన్న సిరిసిల్ల, జూన్ 6 (నమస్తే తెలంగాణ): బాల కార్మికులను బడిబాట పట్టించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో డ్రాప్ అవుట్ నియంత్రణకు పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో వివిధ శాఖల అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో డీఆర్‌డీవో శేషాద్రి, జిల్లా వైద్యాధికారి రజిత, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యతోనే ఉద్యోగావకాశాలు



ఉద్యోగానికి ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం, సిబ్బంది

సిరిసిల్ల టౌన్, జూన్ 6: ఉన్నతమైన విద్యతోనే ఉద్యోగావకాశాలు ఉంటాయని నేతాజీ డిగ్రీ కళాశాల చైర్మన్ జూపల్లి పృథ్వీదర్ రావు అన్నారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో సుమారు వంద మందికిపైగా విద్యార్థు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ, టెక్ బ్రిక్స్ ఐటీ కంపెనీ సంస్థల నిర్వాహకుడు డాకం విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్వ్యూలో 10 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. అనంతరం ఉద్యోగానికి ఎంపికైన విద్యార్థులకు చైర్మన్ జూపల్లి పృథ్వీధర్‌రావు, కళాశాల ప్రిన్సిపల్ రేశం శ్రీకాంత్ నియామక పత్రాలు అందజేశారు. ఇక్కడ జగన్‌మోహన్‌రావు, కళాశాల సిబ్బంది,కంపెనీ ఉద్యోగులున్నారు.

## జిల్లా రెడ్డి సంఘం నూతన అధ్యక్షుడికి ఘన సన్మానం



ముస్తాబాద్‌లో జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి

ముస్తాబాద్, జూన్ 6 : రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన గుండారపు కృష్ణారెడ్డిని శుక్రవారం సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, రెడ్డి సంఘం నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెడ్డి సామాజిక వర్గంతోపాటు అన్ని వర్గాల ప్రజలకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ ముస్తాబాద్ పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం మండలాధ్యక్షులు కుంబాల మల్లారెడ్డి, కొండం రాజిరెడ్డి, కరెడ్ల తిరుమల రెడ్డి, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, మండల బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు శీలం స్వామి, తిరుమల్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతకు తోట ఆగయ్య పరామర్శ



బీఆర్ఎస్ నాయకుడు చంటియాదవ్‌ను పరామర్శిస్తున్న జిల్లా అధ్యక్షుడు ఆగయ్య

సిరిసిల్ల రూరల్, జూన్ 6: బీఆర్ఎస్ సీనియర్ నేత ఆత్మకూరి చంటియాదవ్‌ను శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పరామర్శించారు. ఇటీవలే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌పై కాంగ్రెస్ నేతల దాడి నేపథ్యంలో అడ్డుకోబోయిన బీఆర్ఎస్ నేతలపై పోలీసులు లాఠీచార్జి చేసిన విషయం తెలిసిందే. ఈ సమయంలో తీవ్రంగా గాయపడ్డ చంటి చేతికి ఫ్రాక్చర్ అయింది. దీంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న చంటిని, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, మాట్ల మధు, వలకొండ వేణుగోపాలరావు, జక్కుల నాగరాజు యాదవ్, అడ్డగట్ల భాస్కర్, మోతే మహేశ్ యాదవ్ తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, NADIMETLA LATHA, D/o. Nadimetla Swamy has Married Nagula Naresh, Residing at H.No. 2/40/8/A/1, Block B, Plot No. 8, Theegalaguttapally, Karimnagar-505 001. I have Changed My Name from NADIMETLA LATHA, D/o. Nadimetla Swamy to NAGULA PADMA, W/o. Nagula Naresh.
NT-343048

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

### 8న రాజన్న కోడెల పంపిణీ

వేములవాడ టౌన్, జూన్ 6 : ఈనెల 8న రాజన్న ఆలయానికి సంబంధించి తిప్పాపూర్‌లో గల గోశాల నుంచి కోడెలను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఈ సందర్భంగా గోశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనారోగ్యానికి గురైన కోడెలకు అందిస్తున్న చికిత్సపై వైద్యుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోశాల ఆవరణలో స్టాక్‌గా ఉంచిన ఎండుగడ్డి కొంతమేరకు పాడైపోయి ఉండడంతో దానిని తక్షణమే తొలగించాలని ఆదేశించారు. గోశాలలోని పెద్ద కోడెల ద్వారా గాయాలపాలైన చిన్న కోడెల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, రక్తస్రావాన్ని శుభ్రం చేస్తూ అయోడిన్ ఇతర మందులు అందజేయాలని ఆదేశించారు. కోడెల కోసం అర్హత కల్గిన రైతులు ఆన్‌లైన్‌లో జిల్లా వెబ్‌సైట్‌లోగాని, ఎమ్మార్వో, ఆర్డీవో, మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

### భూవివాదంలో నలుగురిపై కేసు

వేములవాడ రూరల్, జూన్ 6 : వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి గ్రామంలో భూ వివాదంలో నలుగురిపై కేసు నమోదైయింది. నాగయ్యపల్లికి చెందిన కటంగూరి సుజాత తన భూమిని అక్రమించేందుకు యత్నించిన కరీంనగర్‌కు చెందిన జానకిభాయ్, స్వాతి, శంకరయ్య, రమేశ్‌పై ఫిర్యాదు చేయగా వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. గతంలో ఇదే భూమిపై పలుసార్లు కేసులు నమోదు కాగా మరోసారి భూఆక్రమణపై ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

### దాడి ఘటనలో నలుగురికి నాలుగేండ్ల జైలు

వేములవాడ రూరల్, జూన్ 6 : వేములవాడ మండలం అనుపురం గ్రామానికి చెందిన గంగు లక్ష్మీరాజ్యం, బాలవ్వపై దాడి చేసిన నలుగురికి నాలుగు సంవత్సరాల జైలుశిక్షతోపాటు ఐదు వేల జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చిందని వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. పాత కక్షల నేపథ్యంలో అనుపురంకు చెందిన ఎర్రం ప్రవీణ్, ఎర్రం అంజయ్య, ఎర్రం ముత్తయ్య, ఎర్రం శశిలు గంగు లక్ష్మీరాజ్యం, బాలవ్వపై 2017లో దాడిచేసిన ఘటనలో నలుగురిపై నాలుగు సంవత్సరాల జైలు శిక్ష, ఐదు వేల జరిమానా విధించినట్లు సీఐ వెల్లడించారు.

### వ్యాధి నిర్ధారణ శిబిరం

సిరిసిల్ల టౌన్, జూన్ 6: జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీవైనగర్‌లో ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో రజిత పర్యవేక్షణలో స్థానికులకు బీపీ, షుగర్, హెపటైటిస్ బీ,సీ, సుఖ వ్యాధులు, తదితర వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. రాబోవు సెప్టెంబర్ వరకు నిర్ధారణ పరీక్షలు చేస్తామని, ప్రతి ఒక్కరూ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య భద్రత పొందాలని కోరారు. ఇక్కడ జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిత, టీబీ కోఆర్డినేటర్ బిగిందర్, తదితరులున్నారు.

### గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

సిరిసిల్ల రూరల్/ఇల్లంతకుంట/బోయినిపల్లి రూరల్/కోనరావుపేట, జూన్ 6 : జిల్లాలోని పలు గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు ఇచ్చారు. ఈ సదస్సుల్లో తహసీల్దార్లు జయంత్‌కుమార్, ఫారుఖ్,నారాయణ రెడ్డి, ఎల్సాని ప్రవీణ్, డిప్యూటీ తహసీల్దార్లు, ఆర్ఐలు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### అధికారంలోకి వచ్చిన పీఏసీఎస్ పాలక వర్గం

ఇల్లంతకుంట, జూన్ 6 : మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం పాలక వర్గ డైరెక్టర్లు శుక్రవారం అధికారిక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రొండ్ల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, కొంతకాలంగా పాలక వర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టగా కోర్టు తీర్పు వల్ల కాల పరిమితి పొడిగించడంతో మళ్లీ అధికారంలోకి వచ్చామన్నారు. అందరి ఆశీస్సులతో మళ్లీ చార్జి తీసుకుని రైతులకు సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గం డైరెక్టర్లు, సీఈవో రవీందర్‌రెడ్డితోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడ దవాఖానను సందర్శించిన కాయకల్ప బృందం



వేములవాడ ఏరియా దవాఖానకు వచ్చిన కాయకల్ప బృందంతో వైద్యులు, సిబ్బంది

వేములవాడ, జూన్ 6: వేములవాడ ఏరియా దవాఖానను శుక్రవారం కాయకల్ప బృందం సందర్శించిందని హాస్పిటల్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ రవీందర్ తెలిపారు. డాక్టర్ సతీశ్, అస్సెసర్ స్టెల్లాలతో కూడిన కాయకల్ప బృందం దవాఖానలోని పలు విభాగాల్లో తనిఖీలు నిర్వహించింది. హాస్పిటల్‌లో అందుతున్న సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వ్యాధి నివారణ, నిర్ధారణ, పారిశుధ్య నిర్వహణ, పర్యావరణ రక్షణ, దవాఖాన నిర్వహణ వంటి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ, హాస్పిటల్‌లో అందుతున్న సేవలు, నిర్వహణ పట్ల కాయకల్ప బృందం సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. గతంలోనూ ఈ దవాఖానకు మూడుసార్లు కాయకల్ప అవార్డుతోపాటు ఎన్‌క్వాస్‌లో మొదటి స్థానం, లక్ష్యలో మొదటి స్థానంలో నిలిచిందని గుర్తు చేశారు. ఈ ఏడాది సైతం హాస్పిటల్ మరోసారి కాయకల్ప అవార్డులో మొదటిస్థానంలో నిలుస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడ ఆయన వెంట ఆర్ఎంవో డాక్టర్ పెరుక తిరుపతి, వైద్యులు నిషాత్ సల్మా, సుభాషిణి, సంతోష్ చారి, జిన్నా ప్రణతి రెడ్డి, నిక్షిప్త, వర్షిణి, ఏవోలు నాగభూషణం, నాగరాజులు, నర్సింగ్ సూపరింటెండెంట్లు సుందరి, అంజమ్మ, విజయలక్ష్మి, ఐసీఎన్ సిస్టర్ బ్లాస్మా, శానిటేషన్ సూపర్‌వైజర్ హరీశ్, మహేశ్ తదితరులున్నారు.

### క్రికెట్‌పై పెరిగిన ఆసక్తి

వేములవాడ, జూన్ 6: గ్రామాల్లో క్రికెట్ క్రీడపై యువతలో ఆసక్తి పెరిగిందని జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పుర్మాని లింగారెడ్డి అన్నారు. హైదరాబాద్ క్రికెట్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో వేములవాడలో నిర్వహించిన వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన శిక్షణ పొందిన క్రీడాకారులకు పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ క్రికెట్ శిక్షణకు ఆసక్తి పెరిగిందన్నారు. ఇక్కడ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోచ్ శ్రీనివాస్‌రెడ్డి, సమ్మర్ క్యాంప్ ఇన్‌చార్జులు పెద్దిరాజు, శ్రీకాంత్‌రెడ్డి,రాజు, నవీన్‌పటేల్,నిఖిల్‌గౌడ్ క్రీడాకారులున్నారు.

### బోరగుట్టలో ఇళ్ల స్థలాలివ్వాలి

ముస్తాబాద్ జూన్ 6 : ముస్తాబాద్ మండలం నామాపురం గ్రామ శివారులో బోరగుట్ట ప్రాంతంలో గతంలో ఉన్నామని, మాకు అక్కడ ఇళ్ల స్థలాలివ్వాలని శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహిళలు నిరసన తెలిపారు. ఈ విషయమై అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో మోతుకూరి ఎలవ్వ, మోతుకూరి సాయవ్వ , రేణ, కొమురవ్వ, రాజవ్వ, శివరాత్రి సత్తవ్వ, బాలమ్మ, ఐలవ్వ, బాలవ, రేనా, ఐలవ కొమురవ్వ నిర్మల సూర్యలక్ష్మి, సూర మల్లవ్వ, ఆలకుంట పాపావ్వ, తదితరులున్నారు.

### మెరుగైన వైద్య సేవలందిస్తాం

రుద్రంగి, జూన్ 6: గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంలో 1 కోటీ 43లక్షలలో 30 పడకల దవాఖాన నిర్మాణ పనులను ఆయన పరిశీంచారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, భవన నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత, నాయకులు తర్రె మనోహర్, కొమురె శంకర్, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్, సామ మోహన్, గండి నారాయణ, సూర యాదయ్య, దాసరి గంగారాజం, అభిలాష్, నర్సరెడ్డి, లచ్చిరెడ్డి, లింగం, గంగాధర్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా బడిబాట ర్యాలీలు



ఇల్లంతకుంట : గాలిపెల్లి గ్రామంలో ర్యాలీ తీస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఇల్లంతకుంట/కోనరావుపేట/వేములవాడ రూరల్/వేములవాడ టౌన్ /గంభీరావుపేట/ముస్తాబాద్, జూన్ 6: గ్రామాల్లో శుక్రవారం బడిబాటలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీలు తీశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలోనే కార్పొరేట్ స్థాయి విద్య అందుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీ ఆవరణలో ఎంఈవో జీ కృష్ణహరి ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. గంభీరావుపేట మండలం గోరంటాలలో ఉపాధ్యాయులు అటవీ ప్రాంతంలో పనులు చేస్తున్న ఉపాది కూలీల వద్దకు వెళ్లి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎంఈవోలు శ్రీనివాస్ గౌడ్, మురళీనాయక్, జీ కృష్ణహరి, రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దైవదర్శనానికి వెళ్లి వస్తుండగా కారును ఢీకొట్టిన పికప్ వాహనం

- ఆరుగురికి గాయాలు

ఎల్లారెడ్డిపేట, జూన్ 6: ఓ కారు డ్రైవర్ తమ కుటుంబ సభ్యులతో కలిసి వేములవాడ దైవదర్శనానికి వెళ్లి వస్తుండగా, ఓ వ్యక్తి మహీంద్రా పికప్ వాహనంతో అతివేగంగా వచ్చి ఢీకొట్టాడు. ప్రమాదంలో కారులోని ఆరుగురికి గాయాలయ్యాయి. ఈ మేరకు వాహనం నడిపిన వ్యక్తిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం, గుంటూరు జిల్లా అంకిరెడ్డిపాలెం మండలం నల్లపాడుకు చెందిన చల్ల గిరిధర్ రెడ్డి ఉపాధి నిమిత్తం నిజామాబాద్‌లో ఉంటున్నాడు. శుక్రవారం తన భార్య సంగీత, వదిన రాధ, వదిన కూతుర్లు సాత్విక, సాహిత్య, మనోజ్ఞను కారులో ఎక్కించుకుని వేములవాడ రాజరాజేశ్వరస్వామి దైవదర్శనానికి వెళ్లి తిరుగు పయనమయ్యాడు. సాయంత్రం నాలుగున్నర గంటలకు తిమ్మాపూర్ క్రాసింగ్ వద్దకు చేరుకోగానే దుమాలకు చెందిన పాముల సతీశ్ తన పికప్ వాహనంపై కామారెడ్డి వైపు నుంచి వస్తూ అతివేగంగా నడిపి కారును ఢీకొట్టాడు. కారులో ఉన్న ఆరుగురికి గాయాలు కాగా వారిని చికిత్స నిమిత్తం సిరిసిల్లలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించారు. బాధితుడు గిరిధర్ రెడ్డి పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహీంద్రా పికప్ నడిపిన సతీశ్‌పై కేసు నమోదు చేశామని ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

### బైక్ పైనుంచి పడి హోంగార్డుకు తీవ్రగాయాలు

వీర్నపల్లి, జూన్ 6: ద్విచక్ర వాహనం పైనుంచి కిందపడగా హోంగార్డుకు తీవ్ర గాయాలయ్యాయి. వీర్నపల్లి పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న జ్యోతి శుక్రవారం రాత్రి డ్యూటీ ముగించుకొని గ్రామానికి చెందిన ఒకరి బైక్‌పై బంజేరులోని తన ఇంటికి వెళ్తున్నది. బైక్‌పై వెనుక కూర్చున్న ఆమె బాబాయిచెరువు తండా మూలమాలుపు వద్ద అదుపుతప్పి బైక్‌పై నుంచి కిందపడింది. తీవ్రగాయాలైన ఆమెను స్థానికులు చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతున్న బాధితురాలిని సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఐ ఎల్లాగౌడ్ పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఘటన వివరాలను పోలీసు ఉన్నతాధికారులు ఆరా తీశారు. ఎస్ఐని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా, జ్యోతిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు.

### గోవులను వధిస్తున్నారని ఫిర్యాదు

వేములవాడ, జూన్ 6: బక్రీద్ నేపథ్యంలో పట్టణంలోని సుభాష్‌నగర్‌లో వధశాల వద్ద గోవులను వధిస్తున్నారని డయల్ 100కు విశ్వహిందూ పరిషత్‌కు చెందిన కొందరు నాయకులు ఫిర్యాదు చేశారు. వెంటనే విశ్వహిందూ పరిషత్, పట్టణ ముస్లిం, మైనార్టీ నాయకులతో కలిసి ఏఎస్పీ శేషాద్రినీరెడ్డి వధశాలను పరిశీలించారు. అందులో ఎద్దులు మాత్రమే ఉన్నాయని, గోవులు లేవని నిర్ధారించారు. తాజా పరిణామాలతో శుక్రవారం ఎస్పీ మహేశ్ బీ గితే రాత్రివేళలో సుభాష్‌నగర్ ప్రాంతానికి చేరుకొని పరిస్థితులను సమీక్షించారు. ఇక్కడ పట్టణ సీఐ వీరప్రసాద్, వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.